COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : తేది : 05 మార్చి, 2020.

## కాకినాడ ఎస్ఈజెడ్ రైతాంగ సమస్యలను తక్షణం పరిష్కరించాలి

గత 15 సంవత్సరాలుగా ఎలాంటి పురోగతి లేకుండా ఖాళీగా ఉన్న 10 వేల ఎకరాల కాకినాడ ఎస్ఈజెడ్ భూములపై అదానీకి 49% వాటాలు బదలాయిస్తూ చేసుకున్న ఒప్పందానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు ఈరోజు మీడియాలో వార్తలు వచ్చాయి. రైతాంగ సమస్యలు పరిష్కరంచకుండా ఎస్ఈజెడ్ను బదలాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఎస్ఈజెడ్కోసం ఈ భూములు తీసుకోవడంపై అనేక గ్రామాల రైతులు ఆమోదం తెలపలేదు. అవార్డు ఇచ్చిన భూములకు కూడా నామమాత్రం పరిహారం ఇచ్చారు. మూడోవంతు భూముల రైతులు ఎలాంటి పరిహారమూ తీసుకోలేదు. వారు తమ భూములపై తమకే హక్కులు ఉండాలని కొంత కాలంగా పోరాడుతున్నారు. గత ప్రభుత్వం రైతులపై కేసులు పెట్టి వేధించింది. ఉద్యమాన్ని బలవంతంగా అణచివేయాలని చూసింది. జగన్మోహన్రెడ్డిగారి ప్రభుత్వం 3 నెలల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఒక కమిటీని కూడా వేసింది. కానీ ఇంత వరకు పరిష్కారం కాలేదు. చట్ట పరంగా 5 సం॥లలోపు ప్రాజెక్టు ప్రారంభించకుంటే ఆ భూములపై యాజమాన్యాలకు హక్కులుండవు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి గుర్తింపుగలిగిన పరిశ్రమ అక్కడకు రాలేదు. 15 సం॥లుగా ఖాళీగా ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రైతులకు భూములు వాపసు ఇవ్వలేదు. ఇది అన్యాయం. భూములు కోల్పోయిన రైతులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే రైతుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించే వరకు ఎస్ఈజెడ్పై ఏ కంపెనీకి అధికారం ఉండకూడదు, బదలాయింపులు ఆమోదించకూడదు. రైతులతో చర్చించి న్యాయమైన పరిహారం ఇవ్వాలి. గతంలో భూములిచ్చిన వారికి కూడా పరిహారం పెంచాలి. పంపాదిపేట రైతుల నుండి రెండోసారి సేకరించిన భూములపై కూడా రైతులతో ఒప్పందానికి రావాలి. రైతులపై కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

(వి.శ్రీ.మ.)

**(వేనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి